

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్
## కామారెడ్డి

శనివారం 19 జూలై 2025 7 పేజీలు


### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను

# తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

**- ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా మెరుగైన శిక్షణ అందించాలని హితవు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో సమావేశమై, ఒక్కో విభా గం వారీగా నమోదైన ఫలితాలను, అధ్యాపకుల ఖాళీలు, అవసర మైన మౌలిక సదుపాయాలు తదితర అంశా లను సమీక్షించారు. అనంతరం తరగతి గదులు, వర్క్ షాప్ లను సందర్శించి, పని తీరును పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యి, వారికి అందిస్తున్న శిక్షణ తీరు తెన్నుల గురించి అడిగి తెలుసు కున్నారు. మెకానికల్, సివిల్స్ తదితర వర్క్‌షాప్‌లలో యంత్ర పరికరాల పనితీరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మెరు గైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా విద్యార్థులకు నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని హితవు పలికారు. సాంకేతిక విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోం దన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వివిధ డిప్లొ మా కోర్సులలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తే, విద్యార్థిని, విద్యార్థులు చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. పూర్తి స్థాయిలో శిక్షణ (మిగతా 2లో)



### ఎస్ఎస్సి ఫలితాల్లో

# 100% ఉత్తీర్ణత సాధించాలి

**- ప్రధానోపాధ్యాయులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ శుక్రవారం రోజున జిల్లాలోని అందరు మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు & MIS సిబ్బం దితో కలెక్టరేట్ IDOC హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు నమోదు చేసే FRS యాప్‌లో 100% నమోదు కావాలని చెప్పడం జరిగింది. ఈ విద్యా సంవ త్సరంలో SSC ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచడంలో అందరు ప్రధానోపా ధ్యాయులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా విద్యా ర్థులందరి కీ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి. మధ్యాహ్న భోజనం వంట గదిలో పరిసరాలలో పరిశుభ్రత పాటిం చాలని ఆదేశించారు. మండల స్థాయిలో వికలాంగ విద్యార్థులకు (మిగతా 2లో)




### ముందుగా గుర్తిస్తే

# క్యాన్సర్‌ను నివారించవచ్చు

**- క్యాన్సర్ పట్ల అవగాహన చేయడం అభినందనీయం**

**- పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను నివారించవచ్చని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందు క్యాన్సర్ హాస్పటల్ ఆవరణంలో ఉచిత క్యాన్స ర్ పరీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అమెరి కాలో వైద్య విద్య చదువుకున్న 12 మంది విద్యార్థు లను అభినందించారు. ఇందుర్ క్యాన్సర్ హాస్పటల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 250 మందికి (మిగతా 2లో)






# పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం

**- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య- బాన్సువాడ రూరల్**

పేదల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను (మిగతా 2లో)



# సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

2లో..



# కళాశాలలో హాజరు శాతాన్ని పెంచండి !

**- జిల్లా స్పెషల్ ఆఫీసర్ దాసరి ఒడ్డన్న**

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు శాతాన్ని పెంచాలని, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డన్న అన్నారు. శుక్రవారం పిట్లం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శిం చి, అధ్యాపకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం పిట్లం మండలంలో 569 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించారని, కేవలం ఒక్క 119 మంది మాత్రమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరా రని, ఎందుకు హాజరు శాతం పెంచలేకపోతు న్నారని, కళాశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి సమాచారాన్ని సేకరించి స్వయంగా ఇంటికి వెళ్లి వారిని చైతన్యపరిచి ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చేర్పించే విధంగా కృషి చేయాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు మేలైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్క అధ్యాపకుడు పని చేయాలని వారికి సూచించా రు. కళాశాలలో వాటర్ శుద్ధి యంత్రం చెడిపోయిన విషయమై తన దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే విషయాన్ని తెలియపరుస్తూ, ఉన్నత విద్యా మండలికి సిఫార్సు లేఖ రాయాలని వెంటనే వారు మరమ్మత్తులకు అనుమతినిస్తారని ఆయన తెలిపారు. కళాశాలలో ప్రతి సౌకర్యాన్ని మెరుగుపరచాలని కళాశాల లో వసతుల కల్పనకు మెయింటెనెన్స్ కింద ప్రతి నెల 12 వేల రూపాయలు ప్రభుత్వపరంగా ఇవ్వడం జరుగుతుందని, ఇంకా ఏమైనా అవసరం ఉంటే ఉన్నత మండల కి తెలియజేసి నిధులు రాబట్టు కోవాలని ఆయన తెలిపారు. అధ్యాపకులు విద్యా బోధనలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలి పారు. అనంతరం కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా ఉంచాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**సూర్య, భీమ్‌గల్**



పట్టణంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ నిర్వ హించారు.ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే పండగలో భాగంగా విద్యార్థుల పోతరాజుల వేష ధారణ, శివ సత్తుల వేషధారణతో అలరించారు.డప్పుల మోతలతో పోతరా జులు, శివసత్తుల బయలెల్లగా మంగళ హారతులు బోనాలతో ఊరేగింపుగా పట్టణ వీధుల నుండి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని బోనాలు సమర్పించా రు. విద్యార్థినిలు,ఉపాధ్యాయురాలు కూడా బోనమెత్తారు. వర్షాలు సమృద్ధిగా కురిసి అందరూ ఆయురారోగ్యలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ డా.షఫీ,మేనేజింగ్ డైరెక్టర్ సనా, ప్రధానోపాధ్యాయులు రాధకృష్ణన్, ఉపాధ్యాయులు ,పాల్గొన్నారు.

## బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**-డీఎస్పి విట్టల్ రెడ్డి.**

**సూర్య -బాన్సువాడరూరల్**



బ్యాంకుల్లో డబ్బులు డ్రా చేసుకొని వెళు న్న వారిని దుండగులు టార్గెట్ చేసు కుని దోసుకెళ్తున్నారని, బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డీఎస్పి విట్టల్ రెడ్డి సూచించారు. శుక్రవారం బాన్సువాడ డీఎస్పి కార్యాల యంలో బ్యాంకు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వినియోగదారులకు సెక్యూరిటీ కల్పించడం మన బాధ్యతని, బ్యాంకు చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీని నియమించాలన్నారు .ఏటీఎంలో అవసరానికి మించి డబ్బులు నిల్వ చేయవద్దని, అవసరాన్ని బట్టి ఏటీఎంలలో డబ్బులు ఉంచాలని తెలి పారు. డబ్బులు విత్ డ్రా చేసుకునే వినియోగదారులు, తమ వెంట ఒకరిని బ్యాంకులకు తీసుకెళ్లి డబ్బులు డ్రా చేయాలన్నారు. డ్రా చేసిన డబ్బులతో ఎక్కడ ఆగకుండా నేరుగా ఇంటికి వెల్లాలన్నారు. సైబర్ నేరాలు బాగా పెరిగిపోతున్నాయని, ఫేక్ కాల్స్ మెసేజ్ లకు ఎవరూ స్పందించొద్ద న్నారు. కార్యక్రమంలో సీఐ అశోక్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్ వే పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవం.

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని సన్వే పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలను విద్యార్థులు,ఉపాధ్యాయులు నిర్వహించారు. గ్రామంలోని పెద్ద పోచమ్మ గుడి వరకు విద్యార్థులతో ఊరేగింపుగా వెళ్లి బోనాలు మరియు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లిం చారు. ఆషాడమాసం సందర్భంగా గ్రామాల లోని అమ్మవార్లకు బోనాలు నైవేద్యంగా సమర్పిస్తామని పాఠశాల కారెస్పాండెంట్ శేఖర్ యాదవ్ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు నాగ పరమేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి జైలు శిక్ష..

**సూర్య నవీపేట్**

మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతు పట్టుబడిన ఎల్ కె ఫారం గ్రామానికి చెందిన నరగణి సత్యనారాయణ గౌడ్ (47) ను శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అయిన నూర్జహాన్ బేగం 2 రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.

## ఇందూరు హైస్కూల్లో ఎన్‌సిసి సర్టిఫికెట్ల ప్రదానం

**సూర్య బోధన్**




ఎన్‌సిసి విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ప్రధానమైన విషయాలని, నిజామాబాద్ ఎన్‌సిసి బెటాలియన్ కమాండెంట్ కల్నల్ పి. విష్ణునాయర్ పేర్కొన్నారు. బోధన్ పట్టణంలోని ఇందూరు హైస్కూల్‌లో ఎన్‌సిసి - ఏ విద్యార్థులకు సర్టిఫికెట్‌లను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌సిసి శిక్షణలో రాటుదేలి దేశానికి సేవలందించే సైనికులుగా ఉజ్వల భవిష్యత్తును అందుకోవచ్చని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో స్థాపించిన ఎన్‌సిసి యూనిట్ ద్వారా శిక్షణ పొంది అనేక మంది విద్యార్థులు భారత సైన్యంలోని మిలిటరీ, నేవీ, ఎయిర్ ఫోర్సులో అనేక హోదాలలో దేశానికి సేవ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమాండెంట్ కల్నల్ పి. విష్ణునాయర్ చేతుల మీదుగా 44 మంది కాడెట్‌లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అదేవిధంగా కొత్త బ్యాచ్‌కి న్యూ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి, 50 మంది విద్యార్థులను ఎన్‌సిసి సిబ్బంది ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్, ప్రధానోపాధ్యాయులు కె.ఎస్. రామారావు, సుబేదార్, అనూజ్ రాణ, బిహెచ్‌ఎం సతీందర్ జీత్, హవల్‌దార్ శ్రీకాంత్, ఏఎన్‌ఓ సాయిలు, పిఇటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**సూర్య- నవీపేట్:**

నవీపేట్ సెక్షన్ పరిధిలో గల 13/11 కెవి యంచ విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా శనివారం మధ్యాహ్నం 02 గంటల నుండి సాయంత్రం 06 గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ అధికారి ఏడిఈ ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున 13/11 కెవి యంచ పరిధిలో గల విద్యుత్తు వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

## సన్నహాక సమావేశానికి మండలవాసులు..

**సూర్య- నవీపేట్:**



జిల్లా కేంద్రంలో గల లక్ష్మి కళ్యాణ మండపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన చేయూత, వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సమావేశాని విజయవంతం చేయడానికి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి పెన్షన్ దారులు భారీగా తరలి వెళ్లారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పెన్షన్, వికలాంగుల పెన్షన్, కండరాలు క్షీణించిన వారి పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ చేయూత, వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశామని. వీరికి మద్దతుగా ఈ సమావేశానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇన్చార్జ్ ఆకారం రమేష్, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భయ్యా సతీష్, గంగాధర్ పంతులు, సంతోష్, జ్ఞానేశ్వర్, గోవింద్, సాయన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు రైతులు సహకరించాలి

**- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి**

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివా రులో నిర్మిస్తున్న నాగమడుగు ఎత్తి పోతల పథకం పైప్ లైన్ ఏర్పాటు కోసం భూసేకరణకు రైతులు సహకరించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. సోమవారం నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో వడ్డేపల్లి, జక్కాపూర్ గ్రామాల రైతులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాగమడుగు ఎత్తిపో తల పథకం పైప్ లైన్ ఏర్పాటు కోసం రైతులు భూమిని ఇచ్చి సహకరిం చాలని అన్నారు. రైతుల అభిప్రాయం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాల న్నారు. ఈ సమావేశంలో వడ్డేపల్లి గ్రామానికి చెందిన రైతు నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పైపు లైన్ కోసం రైతులు ఇచ్చే భూమిపై రైతులకు హక్కులు ఉండాలని అన్నారు. గతంలో భూ సేకరణ జరిగినప్పుడు రైతులకు ఎకరాకు 17 లక్షల రూపాయలను చెల్లించారని ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఎకరాకు 30 లక్షల రూపాయ లను ఇవ్వాలన్నారు. ఈ ప్రాజెక్టు వడ్డేపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్నందున వడ్డేపల్లి పేరు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ భిక్షపతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సర్వేయర్ శ్రీకాంత్, లతోపాటు రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విప్లవ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**సూర్య రెంజల్**



కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విప్ల వ స్ఫూర్తిని కొనసాగిద్దాం, అమర త్వం చిరస్థాయికి పోరాడిన వ్యక్తి అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్టి నాగ న్న, రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్ లు అన్నారు.రెంజల్ మండలం లోని బోర్గం గ్రామంలో ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. పార్టీ ఆదేశాల ప్రకారంగా ఎక్కడికి వెళ్లి పనిచేయాలన్న పిలుపుని అందుకుని పనిచేసిన క్రమశిక్షణ కలిగిన ఆదర్శమూర్తి రాయల చంద్రశేఖర్ 40 ఏళ్లుగా రహస్య జీవితం గడిపి గిరిజనుల ఆదివాసుల వారితో కలిసి మెలిసి గొప్ప విప్లవ ఉద్యమాకారుడు అని అన్నారు. చివరి శ్వాస వరకు అఖిలభారత ఐక్య రైతు సంఘం మార్గంలో పోరాటలు నిర్వహించి కమ్యూ నిస్టు యోధుడు విప్లవ నాయకుడు చంద్రశేఖర్ ను స్మరించుకోవడం అంటే బలమైన విప్లవ ఉద్యమాలను నిర్మించటమే అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల కార్మిక సంఘం రెంజల్ మండల కార్యదర్శి షేక్ నసీర్,మండల నాయకులు సిద్ధ పోశెట్టి, తరుణ్, దేవరావ్, సాయిలు, షేక్ మౌలానా, గంగాధర్, సాయిలు,రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వసతులు కల్పించాలి

**సూర్య మాక్లూర్**



మండలంలోని దాస్ నగర్ మహాత్మ జ్యోతిభాపులే బాలికల గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేవని బీజేపీ నాయకులు విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, వైద్య సదుపాయాలు,సరిపడ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.పాఠశాల గేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించగా పోలీసులు వచ్చి నిరసనను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వినోద్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ధర్మపతి,కార్యదర్శి నరేష్,సాయిలు,మాజీ అధ్యక్షుడు సురేష్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఉదారత..

**సూర్య -నిజాంసాగర్**



జుక్కల్ ఎస్సై నవీన్ చంద్ర ఉదారత చాటుకున్నారు.జుక్కల్ మండలంలో నీ ఎం పి యు పి ఎస్ కంటాల పాఠశాలలోని విద్యార్థులందరికీ తన స్వంత ఖర్చులతో ఐడి కార్డులు, టై, బెల్ట్ లు పంపిణీ చేశారు .సుమారు 8000 రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు అందించారు. జుక్కల్ మండల విద్యాధికారి శ్రీ తిరుపతయ్య, జుక్కల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు హనుమంత్ రెడ్డి లు ఎస్ఐ ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్సైని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి సంతోష్ కుమార్ ఉపాధ్యాయ బృందం , అరుణ్ పటేల్ , ప్రభాకర్ దేశాయ్ , శ్రీ రంగ్ , జల్ సింగ్ , మనోహర్ పాటిల్, నాగ్ రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

## - ఎకరాకు 30 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి - వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న నాగమడుగు ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని వడ్డేపల్లి గ్రామానికి చెందిన రైతు నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. నాగమడుగు ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో లో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి నిర్వహించిన రైతుల సమావేశంలో రైతుల తరపున మాట్లాడడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కు కోరడం జరిగిందని తెలిపారు.రైతుల తరపున



వారి యొక్క సమస్యలను మరియు కొన్ని సూచనలను సబ్ కలెక్టర్ కు విన్నవించడం జరిగింది అన్నారు. ఈ ప్రాజెక్టు లో వడ్డేపల్లి గ్రామంలతో పాటు ఐదు గ్రామాలకు ప్రతిపాదించిన పైపులైన్ సంబంధించి 2593 ఎకరాలకు చెరువులను నింపే ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని దానికి సంబంధించిన పనులను తొందరగా ప్రారంభించాలని కోరుతూ ప్రాజెక్టు మొదటి విడతలో 14,000 ఎకరాలకు నీరందించే పైప్ లైన్, ప్రాజెక్ట్ నుండి దాదాపు 9 కిలో మీటర్ పరిధిలో ఉన్న రైతులందరికీ ఒకేసారి భూ సేకరణ చేయాలని, భూమి కోల్పోయిన రైతులకు గతంలో ఈ ప్రాజెక్టులో భూమి కోల్పోయిన రైతులకు ఎకరాకు పరిహారం ఎకరాకు 17 ఇచ్చారని, ప్రస్తుతం పెరిగిన మార్కెట్ ధరలకు అనుగుణంగా ఇప్పుడున్న పరిస్థితులలో ఆ యొక్క పరిహారం సరిపోదని ఎకరాకు 30 లక్షల పరిహారం చెల్లించాలని రైతులందరికీ న్యాయం చేసే విధంగా చూడాలని సబ్ కలెక్టర్ గారికి కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రైతులు, గ్రామస్తులు హనుమంత్ రెడ్డి, మచ్చా రవీందర్, సాయిలు పండరి, సాయి రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

## రైతన్నల కంట నీరు తుడిచే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి జిల్లా బీజేపీ నాయకులు కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డిని కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాభావం, సాగునీటి కొరతతో నిజామాబాద్ జిల్లాలో రైతన్నలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. భూములు ఎండిపోయాయి, విత్తనాలు వేసిన పొలాలు బూడిదైపోతున్నాయి. ఈ గంభీర పరిస్థితిని పట్టించుకోవాల్సిన ప్రభుత్వం గాఢ నిద్రలో ఉంది. రైతుల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోంది.నిజాంసాగర్ కెనాల్ ద్వారా తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు."రైతు బతుకుబండిని చీల్చే విధంగా వ్యవహరిస్తోంది ప్రభుత్వం. ఇది ఎంతకాలం చూసి ఊరుకుంటాం? విత్తనాలు వేసిన రైతన్నలు నీరు లేక నిలువెల్ల నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని కెనాల్ ద్వారా నీరు విడుదల చేయాలి. లేకపోతే రైతుల పక్షాన బీజేపీ వారం రోజుల్లో ఆందోళనలు చేపడుతుంది."బీజేపీ రైతులకు అండగా ఉంది. రైతు ఓటుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు రైతులను మరిచిపోయింది. ఇది శోచనీయం. అవసరమైతే, ప్రతి మండలంలోని రైతులతో కల్సి కలెక్టరేట్ వద్ద ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం.తెలియచేశారు ఈ కార్యక్రమం లో రూరల్ కకన్వీనర్ పద్మారెడ్డి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు మాస్టర్ శంకర్, పంచారెడ్డి శ్రీధర్, ప్రమోద్,జగన్ రెడ్డి,నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## కామారెడ్డి పట్టణంలో కలెక్టర్ మిషన్ భగీరథ, పారిశుద్య పనుల పరిశీలన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**





శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా కామారెడ్డి పట్టణంలో పర్యటించి వివిధ డిపార్ట్మెంట్స్ యొక్క పనులను పర్యవేక్షించినారు ముందుగా కామారెడ్డి పట్టణంలో అమృత్ పథకంలో భాగంగా నిర్మాణం చేయబడుతున్న పైపు లైన్ పనులను కళాభారతి వద్ద సంబంధిత పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్, మెగా సంస్థ వారితో కలిసి పర్యవేక్షించి పనులను వేగవంతంగా చేయవలసినదిగా ఆదేశించినారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నీటి లైన్ ను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించినారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద గల డ్రైనేజీ పూడిక తీయు కార్యక్రమాన్ని పరిశీలించి పూడికనుండి తీసిన వ్యర్థాన్ని వెంటనే అక్కడి నుండి తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించినారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ సిబ్బంది హాజరు,విద్యార్థుల హాజరు పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎంఈఓ మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## జిల్లాలో ఇసుక లభ్యత పర్యావరణ అనుమతులపై డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశం పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఇసుక లభ్యతపై అలాగే పర్యావరణ అనుమతులపై స్టాండింగ్ కమిటీ సమావేశం కలెక్టరు ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశములో పట్టా ల్యాండ్ గుండెనెమిలి గ్రామము, బిచ్కుంద మండ లం, కిష్టాపూర్, బీర్కూర్ మండలం, హస్గుల్, బిచ్కుంద మండలం , కుర్లా గ్రామం, దొంగ్లీ మండలం ఖాత్గెన్ , షెట్లూర్ బిచ్కుంద మండలం స్థానిక అవసరాలకు సంబంధించి ఇసుక లభ్యత వాటి పర్యావరణ అను మతులు ఏ స్థాయిలో ఉన్నాయో ఈ సందర్భంగా చర్చించారు. పాల్వంచ వాగుకు సంబంధించిన డి-సిల్ టే ష ను అనుమతుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ రెవెన్యూ వి.విక్టరు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సబ్ కలెక్టరు, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలు మాను, ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్ ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో ఫ్రైడే- డ్రై డే

**సూర్య పిట్లం**





పిట్లం ప్రతి శుక్రవారం పిట్లం మండల కేంద్రంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బలరాం అన్నారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారం గ్రామంలోని పలు కాలనీలలో డ్రైనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పాటించవలసిన జాగ్రత్తల గురించి ఇంటి యజమానులకు తెలియజేశారు అనంతరం ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఇంటి ముందు అనవసరంగాఉంచుకున్న నీటి సిమెంటు కుండీలలో నీటిని పారబోయించారు. ప్రస్తుతం వర్షాకాలం ఉన్నందున సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నందున ఎవరు కూడా నీటిని నిల్వ ఉంచరాదని నీటిని ఎప్పటికప్పుడు పట్టుకొని వాడుకోవాలని అలాకాకుండా నీటిని నిల్వ ఉంచడం వల్ల వాటిపై దోమలు వ్యాప్తి చెంది రోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రెంజల్ ఇంచార్జ్ తాహసిల్దార్‌గా మమత బాధ్యతల స్వీకరణ

**సూర్య రెంజల్**



రెంజల్ మండల ఇన్చార్జి తాహసిల్దార్ గా మమత బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఆమె బాధ్యతలను స్వీకరించారు. రెంజల్ తహసిల్దార్ గా పనిచేసినటువంటి శ్రావణ్ కుమార్ సెలవు పై వెళ్లడంతో, ఆయన స్థానంలో వర్ని మండలంలోని డిప్యూటీ తాహసిల్దార్ గ పనిచేసిన మమతను సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్చార్జి తాహసిల్దారు గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. మండలంలోని ప్రజల సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

## పంచాయతీల పురోగతి వివరాలు అందించాలి ఎంపీడీఓ

**సూర్య పెద్ద కొడపుగల్**





పంచాయతీల పురోగతి సూచిక పై మండల ప్రత్యేక అధికారి కిషన్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ ఆరోగ్య నీటిపారుదల పోలీస్, iodsసిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల ద్వారా 2023-24 సంవత్సరం నకు సంబంధించిన పురోగతి వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుక

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అచ్చంపేట్ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగమైన బోనాల పండగ గురించి, సాంస్కృతిక కార్యక్రమాల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ దేవతల రూపాల్లో పోతరాజుల వేషాల్లో ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాయి బాబా, రవీందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**సూర్య నవీపేట్**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న 06 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి నాళేశ్వర్ వాగు నుండి 04 ట్రాక్టర్లు, శుక్రవారం ఉదయం జన్నెపల్లి వాగు నుండి 02 ట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు సిరన్ పల్లి, జన్నేపల్లి గ్రామాల మధ్య 04 ట్రాక్టర్లను, జన్నేపల్లి వాగులో 02 ట్రాక్టర్లు మొత్తం ఆరు అక్రమగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్సై తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన..

**సూర్య నవీపేట్**





మోకన్ పల్లి కస్తూర్బా బాలికల పాఠశాలలో సి హెచ్ సి నవీపేట్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై శుక్రవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బినోల మెడికల్ ఆఫీసర్ డా. విద్యాసాగర్ మాట్లాడుతూ. డెంగ్యూ, మలేరియా జ్వరాలు పై అప్రమత్తంగా ఉండాలని పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం పట్ల జాగ్రత్త వహించి, కలుషిత నీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, సంతోష్, కిషన్, స్నేహిత, రత్న తో పాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులపట్ల వ్యక్తిగత శ్రద్ధతో ఉన్నత ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ ప్రతిరోజూ పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని ఐఐటి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానిలోపాధ్యాయులు ఎఫ్ ఆర్ ఎస్ , యూనిఫారం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఎల్ ఐ పీ తప్పనిసరిగా ఆన్లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఐ ఎఫ్ పీ ప్యానెల్స్ వినియోగించాలని, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ పెట్టీ ఉన్నత ఫలితాలు సాధించాలని ఆయన ఆదేశించారు. వన మహోత్సవం లో భాగంగ మొక్కలు నాటారు. నాటిన మొక్కలు పరిరక్షించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులహాజరు మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిత సెంటర్ లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆ ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మున్సిపల్ కమీషనర్ రాజేందర్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం

**- మహిళా సంఘాలకు 30 కోట్ల 11లక్షల 80 వేల రూపాయల చెక్కులు - మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

**సూర్య, లింగంపేట్**

మహిళలు ఆర్థికంగా బలపడడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలో నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి నియోజక వర్గ స్థాయి మహిళా శక్తి సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.లింగంపేట్ బీట్ పరిధిలో అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వనమహోత్సవంలో మొక్కలు నాటారు. పచ్చదనం పెంచడం అనేది భావితరాల అన్నారు.ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. లింగంపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లు ప్రారంభించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లతో రాష్ట్రంలో పేదింటి ఇంటి కల నెరవేరింద`న్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు.అనంతరం జిఎన్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా చేయూతను అందించేందు కు



ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తుంద న్నారు .స్వయం సహాయక సంఘాల్లోని మహిళ లను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాలను తీసుకుందని, ఇందుకోసం ఇందిరా మహిళాశక్తి ద్వారా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రధానంగా బ్యాంక్‌ల ద్వారా రుణాలిస్తూ వారు ఆర్థికంగా ముందడుగు వేసేలా ప్రోత్సహిస్తోంద`న్నారు .ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధి రుణాలు,ప్రమాద బీమా,లోన్ బీమా,బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ,స్వయం సహాయక సంఘాల బ్యాంకు వడ్డీ రాయితీని అందించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తుందన్నారు.వివోఏ లకు జీతభత్యాలను పెంచే విధంగా మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కావలసిన పెండింగ్ కోసం నియోజకవర్గంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు కృషి చేస్తానన్నారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 కోట్ల 11లక్షల 80 వేల రూపాయలు వివిధ పథకాలకు సంబంధించిన చెక్కులను సంఘాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సెల్ఫ్ డైరెక్టర్ గోపాల్ రావు, పిడి సురేందర్, ఏపిడి విజయలక్ష్మి, డిపిఎంలు శ్రీనివాస్,సాయిలు, సురేష్,రాజయ్య, శోభారాణి, ఏఎంసీ చైర్మన్ రాధా వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారగౌడ్,మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి,వివిధ మండలాల మండల సమైక్య అధ్యక్షురాలు ఏపిఎంలు ఐకెపి సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

**సూర్య వేల్పూర్**



గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు అన్నారు. వేల్పూర్ మండలంలోని శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలు పారిశుద్ధంగా ఉండడానికి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీతాలు పెంచి వేతనాలు రెగ్యులర్ చేయనట్టయితే రాష్ట్రవ్యాప్త సమ్మెను కొనసాగించి ముందుకు వెళ్తామన్నారు. ఇప్పటివరకు పంచాయతీ కార్మికుల బతుకులు అంధకారంగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సపాయి కార్మికులను రెగ్యులరైజ్ చేస్తూ జీతాలను పెంచి అన్ని ఉద్యోగాల్లాగానే పెన్షన్ పథకాన్ని కొనసాగిస్తూ పనులు చేయించుకోవాలని అన్నారు. సఫాయి కార్మికులు నిజమైన దేవుళ్ళని దండం పెట్టిన కేసీఆర్ పంచాయతీ కార్మి కుల సమస్యలను పెండింగ్ పెడితే ఆనాడు మేము సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ మద్దతుగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సపాయి కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వెనక్కి తగ్గి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరికీ కార్మిక చట్టాలు వర్తింపజేయాలని రాష్ట్రంలో 8 గంటల పని విధానమే కొనసాగిస్తామని అసెంబ్లీ తీర్మానం చేస్తే బాగుంటుందన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు లక్ష్మణ్, భూమన్న చెంచు వెంకవ్వ నరసయ్య అనంతు పోషన్న గంగాధర్ పాషా బాబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను గుర్తించి సదరం సర్టిఫికెట్లు అందించాలి

**- సెర్ప్ డైరెక్టర్ గోపాల్ రావు**

**సూర్య- బిక్కనూర్**



దివ్యాంగులుగా ఉండి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి లబ్ధి పొందని వారిని గుర్తించి, వారికి సదరం సర్టిఫికెట్లు అందించాలని రాష్ట్ర సెర్ప్ డైరెక్టర్ గోపాల్ రావు చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక దివ్యాంగుల పునరావస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రిజిస్టర్లను పరిశీలించారు. దివ్యంగా విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా సిబ్బంది కృషి చేయాలని, దివ్యంగా విద్యార్థులకు ఆట వస్తువులు అందించాలన్నారు. విధులలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.దివ్యాంగ పెన్షన్లు పొందని వారికి దివ్యంగా పెన్షన్లు అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ పునరావాస కేంద్రం శిథిలావస్థకు చేరిందని సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి సురేందర్, డిపిఎం శోభారాణి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, సీసీలు, దివ్యాంగ పునరావాస కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

## కార్మికుల పోరాట పలితమే సంక్షేమ బోర్డు

**- దుబాస్ రాములు.**

**సూర్య -బాన్సువాడ రూరల్**



భవన నిర్మాణ కార్మికులపోరాట ఫలితంగానే సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని, కార్మికుల ఇన్సూరెన్స్ లు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేఆలోచన విరమించుకోవాలని రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భవన కార్మికులు మరణిస్తే వారి క్లైమ్ లను ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకుఅప్పగించేఆలోచనను విరమించుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు పోరాట ఫలితంగా సంక్షేమ బోర్డు ఏర్పాటైందని, లేబర్ కార్డు కలిగిన వారు సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం లాంటి క్లైమ్ లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వం కట్టబెట్టే విధానంసరైందికాదన్నారు.జిల్లాస్థాయిలో భవన నిర్మాణ కార్మికుల కోసం యూనియన్ ప్రతినిధులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. 55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 5 వేలు పింఛను అందించాలన్నారు. ఈ సమావేశం లోకమ్మరిరాములు, సాయిలు, హన్మాండ్లు, బాలయ్య, నయీముద్దీన్ పాల్గొన్నారు.

## జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పిట్ల శ్రీధర్

**సూర్య- బాన్సువాడ**



జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పీట్ల శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు,జాతీయ గౌరవాధ్యక్షులురూపం లోకనాథంలు ప్రకటించారు. బాన్సువాడ కు చెందిన పిట్ల శ్రీధర్ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. నూతన జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ ఈసందర్భంగా మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చడానికి జాతీయ స్థాయిలో పోరాటాల చేసి విజయం సాధిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వడ్డెర కులస్తులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందాలంటే, ఐక్యతగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్ల ఉద్యమ చైతన్య యాత్ర త్వరలో చేపడతామన్నారు. శ్రీధర్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల బాన్సువాడ పట్టణ ప్రముఖులతో పాటు, జిల్లా ప్రముఖులు పలువురు ఆయనను అభినందనలతో ముంచెత్తారు.

## జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అవసరం మేరకు ఇసుక సరఫరా చేయాలి

**-జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి ఇసుక అవస రంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ ఇంజనీరింగ్ శాఖల వారీగా జిల్లాలో చేపట్టిన నిర్మాణ సంబంధం అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత ఇసుక అవసరం అవుతుంది. జిల్లాలో ఎంత ఇసుక అందుబాటులో ఉందో ఆయా శాఖల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కావాల్సిన ఇసుక కోసం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖకు చెందిన ఆన్లైన్ పోర్టర్ లో నమో దు చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖలకు అవసరమైన ఇసుక కోసం పోర్టల్ లో నమోదు చేసుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, గనులు భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నగేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపులి సంచారం పై అప్రమత్తంగా ఉండాలి
## చూసినవారు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి

**చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఏలూ సింగ్ మేరు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి సంచారం పట్ల అధికారుల ప్రముత్తంగా ఉండాలని పులి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలని రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారి ఏలూ సింగ్ మేరు జిల్లా అటవీ శాఖ అధికారులు ఆదేశించారు. గత ఐదు రోజులుగా రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామంలోని స్కూల్ తండాలో పెద్దపులి సంచరించిన ప్రాంతాన్ని శుక్రవారం ఏలూరు సింగ్ మేరు పరిశీలించారు. ఆవు పై దాడి చేసిన ప్రాంతాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు పెద్దపులి అడుగుజాడలను అధికారులు ఆయనకు చూపించారు పెద్దపులి ఆచూకీ కోసమే ఏర్పాటు చేస్తున్న ట్రాక్ కెమెరాలను ఆయన పరిశీలించారు పెద్దపల్లి కదిలేఖలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుండాలని అధికారులకు సూచించారు. పులి ఎక్కడికి వెళ్తుంది ఎలా ఉందనే విషయాలను కనిపెడుతూ ఉండాలన్నారు పులికి సంబంధించిన సమాచారాన్ని ప్రతిరోజు తమకు పంపించాలని ఆదేశించారు అంతకుముందు ఆయన కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వనమోత్స కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారిని నిఖిత ఫారెస్ట్ డివిజనల్ అధికారి రామకృష్ణ కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పి చైతన్య రెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి యాదవ సంఘ సభ్యులు యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని కోరారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, యాదవ సంఘనికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,ఇందల్వాయి యాదవ సంగం అధ్యక్షులు గొల్ల లింగం,యాదవ సంఘ మండల సెక్రెటరీ బొట్టు శీను, గొల్ల రాంబాబు, జక్కుల లింబాద్రి, భోగం ప్రశాంత్, కాంట్రాక్టర్ మోతిలాల్, లోకని గంగారాం ఉన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

**సూర్య మాక్లూర్**

మండలంలోని దాస్ నగర్ వద్ద ఇసుక లారీనీ పట్టుకున్నట్లు మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు విచారించగా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న లారీనీ పట్టుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## - పేదల ఆకలి తీర్చే ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే - కార్డు రాలేదని ఆందోళన వద్దు ...ఇది నిరంతర ప్రక్రియ

## - రేషన్ కార్డు ప్రజల హక్కు పత్రం ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్య, ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కొత్త రేషన్ కార్డులను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదు గా గాంధారి, లింగంపేట, నాగిరెడ్డి పేట, ఎల్లారెడ్డి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్లో మొత్తం 5,647 దరఖాస్తులు ఆమో దించగా, మొదటి విడతలో 2,616 కార్డులు పంపిణీ కాగా, ఇంకా 3,031 కార్డులు పంపిణీకి మిగిలి ఉన్నాయన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలి తీరుస్తోంది. గతంలో రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీచేసినప్పుడు ప్రజలు ఆసక్తి చూపేవారు కాదు. ఇప్పుడు నాణ్యమైన సన్న బియ్యం అందించడంతో ప్రతి కుటుంబం ఉపయోగం పొందుతోంది. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం, అదనపు కుటుంబ సభ్యుల పేర్లను జతచేయడం ద్వారా పేదల జీవితాలలో మార్పు తీసుకువస్తోంది.రేషన్ కార్డు పొందిన దశనుంచే సన్న బియ్యం పొందవచ్చని వెల్లడించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ వివరాలను ఈ సందర్భంగా తెలియజేశారు... గాంధారి మండలంలో 2,114 దరఖాస్తులు వచ్చాయని, 1,165 పంపిణీ చేయగ, 949 మిగిలినయి అన్నారు. లింగంపేట మండలంలో 1,574 దరఖాస్తు రాగ, 728 పంపిణీ చేశామని 846 ఇవ్వాల్సి ఉందన్నారు.. అలాగే నాగిరెడ్డిపేట్ మండలంలో 742 అప్లికేషన్లు వచ్చాయని అందులో 78 పంపిణీ చేశామని ఇంకా 664 ఇవ్వాలన్నారు, అలాగే ఎల్లారెడ్డి లో మొత్తం 1,217 కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు వచ్చాయని అందులో శుక్రవారం 645 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశామని, ఇంకా 572 రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉందని ఎల్లారెడ్డి ఎమ్మార్వో ఈ సందర్భంగా తెలియజేశారు... మిగతా లబ్ధిదారుల జాబితా ఆధారంగా లబ్ధిదారులకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందజ స్తామని ఎల్లారెడ్డి మండల తాసిల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. మిగిలిన కార్డులను త్వరలో వివిధ మండల కేంద్రాల్లో పంపిణీ చేస్తామని తహసిల్దార్ కార్యాలయాల అధికారులు తెలిపారు ఈ.కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, వివిధ మండలాల తాసిల్దార్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు రజిత వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ , తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కుడుముల సత్యనారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలి

## ఎన్నికల సన్నాహక ..ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ స్థానాల్లో విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని తన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు. హడావిడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగనాటకానికి తెర లేపారని అన్నారు. అసెంబ్లీ తీర్మానం చేసిన తరువాత ఆర్డినెన్స్ చేసిన చెల్లదని మేధావులు చెబుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పేరిట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మాట్లాడించారాని. హామీనే మర్చిపోయారని విమర్శించారు. సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికలు వేరువేరుగా పెట్టిన ఒకేసారి పెట్టిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. నాయకులు గ్రామాల వారిగా మండలాల వారిగా కార్యకర్త లను సమయత్వం చేయాలని సూచించారు. ఎన్నికల్లో కళ్యాణ లక్ష్మికి వెళ్ళాలి లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ఇస్తామని చెప్పి అధికారం లోకి వచ్చి మర్చిపోయారని విమర్శించారు. ఇది ప్రజలకు వివరించి సమాయత్తం చేయాలన్నా రు. ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్స రాలు దగ్గర పడుతున్న స్థానిక ఎన్నికల నిర్వహిం చడం లేదని కోర్టు మొట్టికాయ వేస్తే ఎన్నికలు హడావిడిగా నిర్ణయించడానికి ప్రభుత్వం సమా యత్తం అయ్యిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు మసీబుద్దిన్ పట్టణ అధ్యక్షులు జూగంటి ప్రభాకర్ రెడ్డి గేరుగంటి లక్ష్మీనారాయ ణ కుంభాల రవి యాదవ్ భాను ప్రసాద్ మినుకూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో హాజరు శాతాన్ని పెంచండి !

## - జిల్లా స్పెషల్ ఆఫీసర్ దాసరి ఒడ్డన్న

**సూర్య పిట్లం**

పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు శాతాన్ని పెంచాలని, ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డన్న అన్నారు. శుక్రవారం పిట్లం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శిం చి, అధ్యాపకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం పిట్లం మండలంలో 569 మంది విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించారని, కేవలం ఒక్క 119 మంది మాత్రమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరా రని, ఎందుకు హాజరు శాతం పెంచలేకపోతు న్నారని, కళాశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి సమాచారాన్ని సేకరించి స్వయంగా ఇంటికి వెళ్లి వారిని చైతన్యపరిచి ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చేర్పించే విధంగా కృషి చేయాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు మేలైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్క అధ్యాపకుడు పని చేయాలని వారికి సూచించా రు. కళాశాలలో వాటర్ శుద్ధి యంత్రం చెడిపోయిన విషయమై తన దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే విషయాన్ని తెలియపరుస్తూ, ఉన్నత విద్యా మండలికి సిఫార్సు లేఖ రాయాలని వెంటనే వారు మరమ్మత్తులకు అనుమతినిస్తారని ఆయన తెలిపారు. కళాశాలలో ప్రతి సౌకర్యాన్ని మెరుగుపరచాలని కళాశాల లో వసతుల కల్పనకు మెయింటెనెన్స్ కింద ప్రతి నెల 12 వేల రూపాయలు ప్రభుత్వపరంగా ఇవ్వడం జరుగుతుందని, ఇంకా ఏమైనా అవసరం ఉంటే ఉన్నత మండల కి తెలియజేసి నిధులు రాబట్టు కోవాలని ఆయన తెలిపారు. అధ్యాపకులు విద్యా బోధనలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలి పారు. అనంతరం కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు పారదర్శకంగా ఉంచాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది

## ఎల్లారెడ్డిలో విషాదం, కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డిమండలంలోని సబ్దల్పూర్ గ్రామానికి చెందిన యువకుడు బయ్యని నవీన్ (28) జూలై 14 వ తారీకు సోమవారం సాయంత్రం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో మిషన్ భగీరథ ప్రాజెక్టులో ప్రతిరోజు లాగే పని చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడని విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఈ ఘటనపై శుక్రవారం మండలంలోని సబ్దల్పూర్ గ్రామానికి వెళ్ళి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, భరోసా కల్పించారు. నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నవీన్ కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు ఆర్థికంగా పూర్తి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# బైకు దొంగతనం నిందితులకు 8 నెలల జైలు శిక్ష

**సూర్య, ప్రతినిధి కామారెడ్డి**

బైకు దొంగతనం చేసిన నిందితునికి 8 నెలల జైలు శిక్ష 500 రూపాయల జర్మనా విధించారు. లింగంపేట్ మండలంలోని రాంపూర్ చెందిన మొక్కల బాబు తమ బంధువుల ఆరోగ్యం బాగాలేదని ఎల్లారెడ్డి లోని నాగేశ్వరరావు ఆసుపత్రికి వచ్చారు. హాస్పిటల్ దగ్గర తన బైక్ హీరో గ్లామర్ టీఎస్ 17 ఈ 87 34 ను పార్కింగ్ చేసి హాస్పిటల్లో ఉన్న బందులో పరామర్శి తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా బైక్ దొరకపోవడంతో 2024 అక్టోబర్ 7న ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దళిత ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఎల్లారెడ్డి కాలనీలో విచారించిన ఇలాంటి ఆధార లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరా పరిష్కరించగా వచ్చిన ఆధార తో పాత నేరస్తులు కదలికలు చావాన్ సుభాష్ అనే వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్యం సుష్మ నిందితుడికి ఎనిమిదిలో జైలు శిక్ష 500 రూపాయలు జరిమాను విశిష్టత పోలీస్ తరఫున వినిపించిన తీపి రామకృష్ణ ఈ కేసును సరిగా పద్ధతులు విచారణ చేసిన ఎల్లారెడ్డి ఎస్ హెచ్ ఓ మహేష్ కోట్ల లైజనింగ్ ఆఫీసు ఎస్సై రామేశ్వర్ రెడ్డి సిడిఓ వెంకటరమణను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# ఇందూరు హైస్కూల్లో ఎన్సిసి సర్టిఫికెట్ల ప్రదానం

**సూర్య బోధన్**

ఎన్సిసి విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ప్రధానమైన విషయాలని, నిజామాబాద్ ఎన్సిసి బెటాలియన్ కమాండెంట్ కల్నల్ పి. విష్ణునాయర్ పేర్కొన్నారు. బోధన్ పట్టణంలోని ఇందూరు హైస్కూల్లో ఎన్సిసి – ఏ విద్యార్థులకు సర్టిఫికెట్లను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎన్సిసి శిక్షణలో రాటుదేలి దేశానికి సేవలందించే సైనికులుగా ఉజ్వల భవిష్యత్తును అందుకోవచ్చని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో స్థాపించిన ఎన్సిసి యూనిట్ ద్వారా శిక్షణ పొంది అనేక మంది విద్యార్థులు భారత సైన్యంలోని మిలిటరీ, నేవి, ఎయిర్ ఫోర్సులో అనేక హోదాలలో దేశానికి సేవ చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కమాండెంట్ కల్నల్ పి. విష్ణునాయర్ చేతుల మీదుగా 44 మంది కాడెట్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అదేవిధంగా కొత్త బ్యాచ్కి న్యూ ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి, 50 మంది విద్యార్థులను ఎన్సిసి సిబ్బంది ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్, ప్రధానోపాధ్యాయులు కె.ఎస్. రామారావు, సుబేదార్, అనూజ్ రాణ, బిహెచ్ఎం సతీందర్ జీత్, హవల్దార్ శ్రీకాంత్, ఏఎన్ఓ సాయిలు, పిఇటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

**సూర్య, భీమ్గల్**

పట్టణంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ నిర్వ హించారు.ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే పండగలో భాగంగా విద్యార్థుల పోతరాజుల వేష ధారణ, శివ సత్తుల వేషధారణతో అలరించారు.డప్పుల మోతలతో పోతరా జులు, శివసత్తుల బయల్లెల్లగా మంగళ హారతులు బోనాలతో ఊరేగింపుగా పట్టణ వీధుల నుండి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని బోనాలు సమర్పించా రు.

విద్యార్థినిలు,ఉపాధ్యాయురాలు కూడా బోనమెత్తారు. వర్షాలు సమృద్ధిగా కురిసి అందరూ ఆయురారోగ్యలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ డా.షఫీ,మేనేజింగ్ డైరెక్టర్ సనా, ప్రధానోపాధ్యాయులు రాధకృష్ణన్, ఉపాధ్యాయులు ,పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించండి

## - పిఆర్సి అమలు చేయండి - టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

**సూర్య బీబీపేట్**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బీబీ పేట మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బీబీపేట మండలంలో పలు పాఠశాలల సందర్శించి విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలు చర్చించడం జరిగింది. కేజీబీవీ బీబీపేట యాడారం, జనగామ తదితర పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మెడికల్ రీయంబర్స్మెంట్, జిపిఎఫ్, సరెండర్ బిల్లులు ఈ కుబేర్



లో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జులై 2023 నుండి అమలు కావలసిన వేతన సవరణ అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డి ఏలు విడుదల చేయాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని హాస్టల్కు కేర్ నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలు పరిష్కరించలేని పక్షంలో యుటిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని దశలవారీ ఆందోళన పోరాటాలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బద్దం వెంకటరెడ్డి, కోశాధికారి రూప్సింగ్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో బోనాలు పండగ సంబరాలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలు సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు బృందంతో ర్యాలీగా బయలుదేరి బాల్కొండ పరిసర ప్రాంతాల్లో పాటలు నృత్యాలు, కోలాట నృత్యాలతో సందడి చేశారు. పాఠశాల విద్యార్థులు అమ్మవారి వేషధారణ మరియు పోతరాజుల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర భాష, వేషధారణ, కళలు, సంస్కృతి-సాంప్రదాయాలు, ఆచారాలు విద్యార్థులకు పరిచయం చేసే ఉద్దేశంతో ఈ బోనాలు పండగను జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు బోనాలు ఎత్తడం విశేషం.ఈ కార్యక్రమంలో మండల విద్యశాఖ అధికారి బట్టు రాజేశ్వర్,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గణేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కృత్యదార పటంతో బోధన

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలం కేంద్రంలోని తెలుగు భాషపై విద్యార్థులకు పట్టును పెంచుకోవడానికి అక్షర పల్లకి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెస్ ఆచార్య ఉపాధ్యాయుని శ్రమ మంచి ఫలితాన్ని ఇస్తుంది. ఈరోజు వేల్పూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజన్న తన అమృతాస్త్రాలతో పిల్లలకు సులభతరంగా బోధించడానికి కృత్యధారపటం అనే కొత్త పద్ధతితో బోధన పద్ధతిని ప్రారంభించారు. దీని ద్వారాపిల్లలకు సులభంగా బోధించడానికి అవకాశం ఉందని తెలిపారు.దీని ద్వారా పిల్లలు తెలుగులో గుణింతాలను ఒత్తులను నేర్చుకోవచ్చని అన్నారు. కంటి చూపు సమస్య ఉన్న పిల్లలు దూరంగా ఉన్న కూడా పిల్లలకు స్పష్టంగా కనిపిస్తుందని, చెప్పే అంశాన్ని పాట రూపంలో అర్థం చేసుకుంటారని అన్నారు. అక్షర పల్లకి ఆచార్య మాట్లాడుతూ పదాలపైన పట్టు పెంచుకోవడానికి ఇలాంటి విధానాన్ని జిల్లాల మొట్టమొదటగా మన వేల్పూర్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యా ధికారి ప్రారంభించడం గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యాధికారికి పాఠశాల తరఫున విద్యార్థుల పక్షాన తెలుగు జాతి పక్షాన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని ఎమ్మెస్ ఆచార్య అన్నారు.

## ఈ నెల 23న రాష్ట్రావ్యాప్తంగా విద్యా సంస్థల బందుకి పిలుపు

**సూర్య - మోపాల్**

విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైకిరికి నిరసనగా ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రావ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కి పిలుపునిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురామ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వామపక్ష విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ యూ, ఐపీఎస్ యూ, ఏఐఎఫ్డీ ఎస్, ఏఐఎస్ఈ, ప్రతినిధులతో కలిసి శుక్రవారం రాష్ట్ర భవనాల అతిథి గృహంలో వేలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రయివేట్ లో ఫీజుల నియంత్రణ చట్టం. ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది నియామకం, ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, ఉపకార వేతనల బకాయిలు చెల్లించాలనే డిమాండ్లను ప్రభుత్వం పరిస్కరించాలని కోరారు.ఈ సమావేశంలో రాజేశ్వర్, అనిల్, గణేష్, రాజు, అంజలి, రాజశేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య స్ఫూర్తితో రామాలయ నిర్మాణం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయాన్ని అయోధ్య లోని రామ మందిర స్ఫూర్తితో నిర్మిస్తున్నామని, మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి చెప్పారు.శుక్రవారం మండల కేంద్రానికి చెందిన పెద్ద బచ్చుగారి శ్రీనివాస్ రెడ్డి ఇరవై ఒక్క వేల రూపాయలు, మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోడపుంటి ప్రకాష్ 25 వేల రూపాయలు, కామారెడ్డికి చెందిన గడ్డం సృజన్ రెడ్డి 11 వేల ఒక వంద 16 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళాధాతలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, సందుగారి రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కొచ్చెర మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

**సూర్య- నసురుల్లాబాద్**



ప్రసిద్ధిగాంచిన కొచ్చర మైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు సందడి చేశారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండల కేంద్రానికి సమీపంలోని కొచ్చేర మైసమ్మ ఆలయానికి ఒక విశిష్టత ఉంది. ఇక్కడికి వచ్చిన భక్తులు అమ్మవారినిదర్శించుకుంటే,కోరిన కోర్కెలుతీరుతాయని ప్రగాఢ నమ్మకం. మండలంలోని మైలారం గ్రామ శివారులోని కొచ్చర మైసమ్మ ఆలయానికి మంగళ, శుక్ర, ఆదివారాల్లో పెద్ద ఎత్తున భక్తులుతరలివస్తుంటారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం మైలారం గ్రామస్తులు ఆలయంలో మేకలు, కోళ్లతో మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని మైలారం గ్రామస్తులు ఆషాడంలో మొక్కులు తీర్చుకున్న తర్వాతే ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. గ్రామం మొత్తం ఆలయం వద్ద మొక్కులు తీర్చుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది.

## ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేసిన ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మండలం లోని బస్వాపూర్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం ఎన్సిడి జిల్లా కోఆరినేటర్ ఊహశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రంలో ఎన్ సి డి స్క్రీనింగ్ వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ఎప్పటికప్పుడు మందులను పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం యాదమ్మ, ఆశా కార్యకర్తలు పుష్పలత, అనురాధ, రజిత తదితరులు ఉన్నారు.

## మహిళలు ప్రత్యేక పూజలు...

**సూర్య రాజంపేట**



గత కొన్ని రోజులుగా వర్షాభావం కొనసాగుతున్న నేపథ్యంలో, రాజంపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి బోనాలు సమర్పించి నీలాభిషేకం చేశారు. వర్షాలు కురవాలని భక్తులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులైన పిట్ల శ్రీను, గుర్రాల రాము, బండారి నరసింహులు, ఆకుల భాను, కుమ్మరి రమేష్, గుర్రాల గిరిబాబు, గుర్రాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ వాతావరణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ పట్టణ కేంద్రంలోని సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం శుక్రవారం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు కోటి రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ సందీప్, మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,సాయికుమార్,భాస్కర్ గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, యూత్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్,కౌడ రవి, సాయిరాం,సుప్పాల రాజు,వాహాబ్ గుండ బాల్ కిషన్, కిరణ్, ఏదుల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు

**సూర్య భీమ్‌గల్**



పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని ముచ్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు.భీమ్‌గల్ మండలం మూచ్కూర్ గ్రామంలో బి.ఆర్.ఎస్ నాయకులు బాసిరి బాలకృష్ణకి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైంది. దీంతో గ్రామ నాయకులు ఇళ్లుకి ముగ్గు పోసి, బాసిరి బాలకృష్ణకి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుల,మత, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనికి,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బురెడ్డి గంగారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మురారి, సీనియర్ నాయకులు కొరడి లింబాద్రి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మొరాయించిన మాధవ్ నగర్ రైల్వే గేట్

**సూర్య- మోపాల్**




నిజామాబాద్ హైదరాబాద్ రహదారిపై మాధవనగర్ వద్ద ఉన్న రైల్వే గేట్ మొరాయించింది. శుక్రవారం ఉదయం రైల్వే గేట్ వేసి తెరిచే సమయంలో సగం వరకు తెరిచిన తర్వాత మూతపడింది. మాధవ నగర్ రైల్వే గేటు సగం వరకే తెరుచుకొని పూర్తి స్థాయిలో గేటు పడలేదు. రైళ్లు మాత్రం అలాగే వెళ్లిపోవడం గమనార్యం గేటు కు ఇరు వైపులా వాహనదారులను సిబ్బంది నిలిపి వేశారు. ప్రస్తుతం గేటు మరమ్మతులు చేస్తున్నారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు నత్త నడక నడుస్తుండగానే ఈ ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపత్యంలో భారీ వాహనాలను దారి మళ్లించడం ఇబ్బందికరంగా మారింది.